కే.కోటపాడు సచివాలయంలో వెక్కిరిస్తున్న ఖాళీ కుర్చీలు

విశాలాంధ్ర-కే.కోటపాడు : గ్రామ సచివాలయాల్లో సిబ్బంది నిల్... హాజరు పట్టీలో అటెండెన్స్ ఫుల్ అన్న చందంగా ఉద్యోగులు ఉన్నారు. ఏదైనా సమస్య చెప్పుకుందాం అన్నా.. దేనికైనా దరఖాస్తు చేసుకుందామన్నా.. ఒకరు కూడా అందుబాటులో ఉండటం లేదని పలువురు ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల వరకు కె కోటపాడు గ్రామ సచివాలయం పరిస్థితి చూస్తే కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఇంటి పన్ను కడదామంటే కార్యదర్శి, గుమస్తా ఎవరు ఉండరు. రెవెన్యూకు సంబంధించి ఏమైనా దరఖాస్తు చేద్దామంటే డిజిటల్ అసిస్టెంట్ ఉండరు. వెల్ఫేర్, మహిళా పోలీస్, ఇంజనీర్, సర్వే, వీఆర్వో ఇంతమంది విధులు నిర్వహించవలసి ఉన్న ఎవరు ఆఫీసులో కనిపించడం లేదని ఆరోపించారు. మంగళవారం గ్రామ సచివాలయానికి అనేక పనులపై వచ్చిన పలువురు లబ్ధిదారులు ఇక్కడ పరిస్థితులను చూసి పెదవి విరిచారు. ఖాళీ కుర్చీలను ఫోటో తీసి స్థానిక విలేకరులకు అందజేశారు. ఉదయం ఎఫ్.ఆర్.సి వేసి వెళ్ళిపోతున్నారని ఆరోపించారు. తన భూమికి సంబంధించి మ్యూటేషన్ కు దరఖాస్తు చేయడానికి గత మూడు రోజుల నుండి తిరుగుతున్న ఎవరూ కనిపించడంలేదని లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ఆరోపించాడు. ఇక సామాన్య ప్రజలకు సేవలు ఎలా అందుతాయని ఆయన ప్రశ్నించాడు. ఈ విషయమై స్థానిక సచివాలయ కార్యదర్శి శ్రీను విలేకరులతో మాట్లాడుతూ మొత్తం సిబ్బందిలో ఇద్దరు మహిళా ఉద్యోగులు మెటర్నిటీ సెలవుపై వెళ్లారని, ఒకరు డిప్యూటేషన్, ఇద్దరు పెన్షన్ వెరిఫికేషన్, ఒకరు బ్యాంకు పనిపై ఇంకొకరు ఇంటి పన్ను వసూలుకు వెళ్లడం జరిగిందన్నారు.

ఉపమాక వెంకన్నను దర్శించుకున్న హోంమంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-నక్కపల్లి : రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఉప్మాక గ్రామంలో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామిని రథసప్తమి సందర్భంగా స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు దేవస్థానం సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రధానప్రసాదాచార్యులు వేద పండితులు ఆశీర్వచం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ నాయకులు కొప్పిసెట్టి వెంకటేష్ టిడిపి నాయకులు కొప్పిసెట్టి బుజ్జి కొండలరావు కురందాసు నూకరాజు జనసేన నాయకులు గెద్దం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఫార్మాలో కాంట్రాక్టు కార్మికుడికి గాయాలు

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్

విశాలాంధ్ర-పరవాడ : పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని విశాఖ ఫార్మా సిటీ లిమిటెడ్ కామన్ ఎఫ్లూయంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ (సిఈటిపి)లో మంగళవారం ఒక కాంట్రాక్ట్ కార్మికుడు గాయపడ్డాడు. ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న కరణం ముత్యాలు అనే కాంటాక్ట్ కార్మికుడి ముఖంపై లిక్విడ్ పడడంతో అతడు గాయపడ్డాడు. గాయపడిన కార్మికుడిని వెంటనే విశాఖలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ ఆరోపించారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే గతంలో కూడా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయన్నారు. యాజమాన్యాలు భద్రతను పూర్తిగా గాలికి వదిలేస్తున్నాయని మండిపడ్డారు. గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్యం అందించి కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. అలాగే యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

కళాశాల ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి

విశాలాంధ్ర-సబ్బవరం : క్యాన్సర్ వ్యాధి పై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి అన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని బోటనీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం క్యాన్సర్ వ్యాధి పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన విధానం మరియు అనునిత్యం క్యాన్సర్ పై అవగాహన, విద్యార్థి దశ నుండి తెలుసుకొని, వాటిపై కుటుంబం మరియు వారి పరిసర ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు... తినే ఆహారం నుండి, నివసించే పరిసర ప్రాంతాల్లో గల వాతావరణాన్ని ప్రతి నిమిషం గమనించాలని,మంచి ఆహారాన్ని స్వీకరించాలని ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా మహిళా విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ఎప్పటికప్పుడు క్యాన్సర్ పై స్క్రీనింగ్ చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శంకర్, తెలుగు శాఖ అధ్యాపకులు ఎస్.సత్యనారాయణ, ఎం.వీ.రామకృష్ణ, ఎం.గోవిందరావు, యమునా, రత్నప్రకాష్, వృక్షశాస్త్ర అధ్యాపకులు వై.రాజేష్, జాతీయ సేవా సమితి ప్రోగ్రాం అధికారి గణేష్ లెక్కల తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాలెం, కట్టుబోలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-రాంబిల్లి : మండలంలో మర్రిపాలెం, కట్టబోలు గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయాధికారిణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ రబీ సీజన్‌లో సాగుచేసే పంటలను రైతు సేవాకేంద్రాల్లో వ్యవసాయ సిబ్బంది ద్వారా పంట నమోదుతో పాటుగా ఈకేవైసి చేయించుకోవాలని సూచించారు.అపరాలలో ఆశించే బూడిద తెగులు,ఆకుమచ్చ నివారణకు ప్రారంభదశలో లీటరు నీటికి 5మి.లీ.వేపనూనెను పిచికారీ చేయాలని, లీటరు నీటికి 10గ్రా.19:19:19 కలిపి పిచికారీ చేయడం ద్వారా పూత గింజ ఏర్పడి దిగుబడి పెరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు, మామిడి చిన్నారావు పొలంలో ద్రవ జీవామృతం తయారీని పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో యమ్.పి.ఇ.ఒ రామారావు, మామిడి చిన్నారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కనకరత్నం, హైమ, రైతులు పాల్గొన్నారు.

యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన కేసులో డిఎస్పీ విచారణ

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయితీ శివారు పెదనాయుడు పాలెం గ్రామానికి చెందిన యువకుడు నారపాడు పూర్ణ శేఖర్ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన కేసులో రెండవ రోజు పరవాడ డి.ఎస్.పి వి విష్ణు స్వరూప్ మంగళవారం దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన విచారణ జరిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వి.సింహాచలం మాట్లాడుతూ నారపాడు పూర్ణ శేఖర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసు పై ఇంకా పోస్ట్ మార్టం రిపోర్ట్ రావాల్సి ఉందని, అలాగే సి డి ఫైల్ పై డిఎస్పి విచారణ చేస్తున్నారని,విచారణ పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సింహాచలం , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నూకంబికా అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర హోంమంత్రి అనిత

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో గోకులపాడు గ్రామంలోని శ్రీ నూకంబిక అమ్మవారిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. మంగళవారం గ్రామంలోని జనసేన యువ నాయకుడు మత్తి కార్తీక్ నూకంబిక అమ్మవారి మొక్కు కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆయన ఆహ్వాన మేరకు మంత్రి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం కార్తీక్ కుటుంబ సభ్యులు మంత్రి అనితను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం , కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ ఎన్. వెంకటరాజు, తుమ్మపాల నాగేశ్వరరావు, కొప్పిశెట్టి బుజ్జి, పుట్టా సుధాకర్, కురందాసు నూకరాజు, కోన అప్పలరాజు, జనసేన మండల అధ్యక్షుడు పప్పల శివ, జనసేన నాయకులు సేనాపతి బాబురావు మాస్టారు, నక్కా శ్రీను, బిజెపి మండల శాఖ అధ్యక్షులు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు చేపల వేట నిషేధ భృతి తక్షణమే చెల్లించాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర-నక్కపల్లి : మత్స్యకర భృతి చెల్లించాలని మండలంలోని రాజయ్యపేట గ్రామంలో మత్స్యకారుల నిరసన చేపట్టారు ఈ సందర్భంగా సిపిఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు సముద్రంలో చేపల వేట నిషేధ భృతి చెల్లించకపోవడం సిగ్గు చేటు అన్నారు.ప్రభుత్వం నుంచి ఇంతవరకు మర బోట్ల ద్వారా సముద్రంలో వేట సాగించే సుమారు రెండువేల మంది మత్యకారులకు 10000 రూపాయలు చొప్పున రెండు కోట్ల రూపాయల అందించాల్సి ఉందన్నారు. మత్స్య సంపద పునరుత్పత్తి సమయంలో ఏటా ఏప్రిల్ 16వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు సముద్రంలో చేపల వేట ను ప్రభుత్వ నిషేధించింది ఇది చాలా ఏళ్లు నుంచి ఈ సమయంలో మత్స్యకారులకు జీవన ఉపాధి ఉండదు. వీరికి చేపల వేట మినహా మరో పని చేయటం తెలియదు. దీంతో తమన్నా ఆర్థికంగా ఆదుకోవాలన్న మత్యకారుల విజ్ఞప్తి మేరకు 1996లో అప్పటి టిడిపి ఒక్క మతికారుడికి రూ 2 వేల చొప్పున పరిహారం అందజేయడం ప్రారంభించింది. అప్పటినుంచి ఏటా క్రమం తప్పకుండా చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు మృతి అందుతున్నది కాలక్రమేన ప్రభుత్వం భృతిని పెంచడంతో గత ఏడాది పదివేలకు చేరింది ఏటా సముద్రంలో చేపల వేట నిషేధ సమయంలోనే మత్స్యశాఖ వద్ద నమోదైన వివరాలు అందజేసింది. అయితే గత ఏడాది సమయంలో ఎన్నికల కోడ్ మత్స్యకారులకు పరిహార (భృతి) అంధకారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సాధించలేదు . గత ఏడాది ఆగస్టు నెల నుంచి డిసెంబర్ వరకు సముద్రంలో ఏర్పడిన అల్పపీడనాలు, వాయుగుండాలి, తుఫాన్ల ప్రభావంతో రోజుల తరబడి చేపల వేటకు వెళ్లలేకపోయామని దీంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మత్స్యకారులు వాపోతున్నారని ఆయన అన్నారు . మరో రెండున్నర నెలలో చేపల వేట నిషేధం అమల్లోకి వస్తుందని, గత ఏడాది నిషేధ సమయంలో ఇవ్వాల్సిన పరిహారం సొమ్మును కనీసం ఇప్పటికైనా విడుదల చేయాలని అంతేకాక గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది చేపల వేట నిషేధ కాలంలో ఒక్కో మత్స్యకారుడికి 20 వేల చొప్పున వచ్చి అందజేయాలని లేనిపక్షంలో సిపిఐ గా పెద్ద ఎత్తున ఉద్యమానికి సమర శంఖం పూనిస్తామని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు , జిల్లా సమితి సభ్యులు అర్జున్ , మండల కార్యదర్శి అజయ్, మత్స్యకార సంఘ నాయకులు బొంది బాబ్జి, పిక్కి అంజి తదితరులు పాల్గొన్నారు.

మైనర్ మూగ బాలికపై అసభ్యకర ప్రవర్తన కేసులో

నిందితుడికి 3 నెలలు కఠిన కారాగార శిక్ష, రూ.30 వేలు జరిమానా

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడి

విశాలాంధ్ర-పాయకరావుపేట : మైనర్ మూగ బాలిక పై అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 3 నెలలు కఠిన కారాగార శిక్ష, రూ.30 వేలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం, పోక్సో కోర్టు తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. 2018 మే 27వ తేదీన పాయకరావుపేట మండలం, అరట్లకోట గ్రామానికి చెందిన నిందితుడు మలక శామ్యూల్ బాధితురాలు తల్లి అమ్ముతున్న కల్లు త్రాగడానికి వచ్చి, వేరే గదిలో ఉన్న మైనర్ మూగ బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. అది చూసిన బాధిత బాలిక అన్న అడ్డుకునే ప్రయత్నం చేయగా, నిందితుడు తోసివేసి పారిపోయాడు. బాధితురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగిన ఆధారాల్ని కోర్టు ముందుంచారు. దీంతో నేరం రుజువు కావడంతో నిందితుడు మలక శామ్యూల్ (41)కు 3 నెలలు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30 వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది మంగళవారం తీర్పు ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఆ సొమ్ము చెల్లించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు మహిళలు, బాలికలపై జరిగిన నేరాలను ప్రాధాన్యత కేసులో భాగంగా ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి, కోర్టులో నేరాభియోగపత్రం సమర్పించి, కోర్టులో విచారణ త్వరగా వచ్చే విధంగా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కేసులో పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి.ఆర్.మూర్తి వాదనలు సమర్థిస్తూ విశాఖపట్నం, పోక్సో కోర్టు జడ్జి తీర్పును వెల్లడించడం జరిగిందని తెలిపారు. ఈ కేసు దర్యాప్తు అధికారులైన అప్పటి పాయకరావుపేట ఎస్సైలు ఎల్.రామకృష్ణ, బి.జోగారావు లకు అభినందనలు తెలిపినట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రాలు ఆవిష్కరణ
- నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు హామీను తక్షణమే అమలు పరచాలి
- ఈ ఏడాది జాబు క్యాలెండర్ తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర-యలమంచిలి : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర మహాసభల గోడపత్రికలను యలమంచిలిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు మాట్లాడుతూ బాబు వస్తే జాబు క్యాలెండర్ వస్తుందని కోటి ఆశలతో కూటమిని గెలిపించుకుంటే జాబు జాడైనా చెప్పకున్నా ఎనిమిది నెలలు అవుతున్న కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగం ఇవ్వలేని ఎడల నిరుద్యోగ భృతి 3000 రూపాయి నిరుద్యోగులకు చెల్లించాలని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి నిలిపివేసిన సెక్టర్లన్నీ పున ప్రారంభించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలిపారు. అలాగే కడపలో ఉక్కు నిర్మాణం తక్షణమే చేపట్టాలన్నారు. ఈ రాష్ట్రంలో నూతన పరిశ్రమలు రావాలన్నా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రత్యేక హోదా బి ఇక ప్యాకేజీ అవసరం తెలిపారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ 11 ఏళ్లలో ఎన్ని కోట్ల ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. భారత దేశాన్ని నిరుద్యోగ భారతంగా మార్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందని తెలిపారు. ఇప్పటికైనా పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగాన్ని నిర్మూలించాలని అన్నారు. 6 నుంచి 9 వరకు జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను యువతి యువకులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్యాన్సర్‌పై ఆందోళన వద్దు

- సామాజిక పరివర్తన ద్వారా కాన్సర్ నివారించవచ్చు
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర-పరవాడ : క్యాన్సర్‌పై ఆందోళన చెందవద్దని, సామాజిక పరివర్తన ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విశాఖలోని టాటా మెమోరియల్ కేంద్రం, హోమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ లో మంగళవారం 'పబ్లిక్ ఔట్రీచ్ కార్యక్రమంను' నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ మరియు పరిశోధన కేంద్రం నిర్వహించే పబ్లిక్ ఔట్రీచ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ లో క్యాన్సర్ రోగుల సంరక్షణకు చేస్తున్న ప్రయత్నాలను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. క్యాన్సర్ గురించి భయం, ఆందోళన వద్దన్నారు. ఋతు పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. క్యాన్సర్ పై స్థానికులకు అవగాహన కల్పించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తించేందుకు రావాలని ముందుకు పిలుపునిచ్చారు. సంరక్షణ నివారణ కోసం చేసే ఆసుపత్రి ప్రయత్నాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హోమి బాబా కాన్సర్ హాస్పిటల్, పరిశోధన కేంద్రం విశాఖపట్నం డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ పాటన్ శెట్టి మాట్లాడుతు క్యాన్సర్ ఆస్పత్రి (ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఎ.ఎన్.ఎమ్.లు, మెడికల్ అధికారులు) అందరూ సైనికుల్లా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆస్పత్రి సిబ్బందిలో ప్రతిఒక్కరు ఛాంపియన్లే నని ఎందుకంటే ఒకప్పటి కష్టసాధ్యమైన క్యాన్సర్ మొదటి దశ గుర్తింపు పై, మీ అందరికీ మేము ఇచ్చిన ప్రాథమిక స్థాయి శిక్షణ అని, ఆ శిక్షణతో మొదటి దశలోనే క్యాన్సర్ ను గుర్తించి నివారణ మరియు చికిత్సకు సాధ్యపడుతుందని తెలిపారు. దీనికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ హోమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ గులియా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. రవి కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కె చంద్ర శేఖర్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఎ.ఎన్.ఎమ్ లు, మెడికల్ అధికారులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గుడివాడ, కరణం ధర్మశ్రీ, బొడ్డేడ

విశాలాంధ్ర-అనకాపల్లి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,మాజీ అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మర్యాదగాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు జగన్ ధర్మశ్రీతో సమావేశమయ్యారు. అనకాపల్లి పార్లమెంట్ వైసిపి ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనకాపల్లి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశాన్ని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసి విజయవంతం చేసినందుకు జగన్మోహన్ రెడ్డి ధర్మ శ్రీని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే చోడవరం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా గుడివాడ అమర్నాథ్ ను అక్కడి పార్టీ నేతలు, కార్యకర్తలకు పరిచయం చేసి చోడవరంలో కూడా సమావేశాన్ని విజయవంతం చేయడంలో ధర్మశ్రీ కృషికి జగన్మోహన్ రెడ్డి నుంచి అభినందనలు లభించాయి. ఈ విషయాన్ని ధర్మ శ్రీ స్వయంగా మీడియాకు చరవాణి ద్వారా వివరించారు. రానున్న ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునే దిశగా అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లతో కలిసి విశేషంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ధర్మశ్రీకి జగన్మోహన్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

క్యాన్సర్‌పై గొలుగొండలో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గొలుగొండ : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన గొలుగొండ పిహెచ్సి పరిధిలో వైద్యాధికారులు శ్యామ్ కుమార్, కీర్తి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గొలుగొండ ప్రభుత్వ పిహెచ్సి వైద్యాధికారి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడకుండా ప్రజలు తీసుకోవలసిన తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రసాదు, హెచ్ వి అరుణ కుమారి ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం

విశాలాంధ్ర-నాతవరం : మండలంలోని గునుపూడి గ్రామానికి చెందిన నిందుగొండ వెంకన్న ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలి దగ్ధమైనది. దీనిపై స్పందించిన నర్సీపట్నం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన వీర సూర్యచంద్ర మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, నేనున్నానంటూ 50 కేజీల బియ్యం, కావలసిన నిత్యవసర సరుకులను అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా రావలసిన నష్టపరిహారము త్వరగా అందేలాగా కృషి చేస్తానని, కొత్త గృహం నిర్మించుకోనానికే ప్రభుత్వ పథకం మంజూరు చేస్తానని అన్నారు. ఆయన వెంట మండల జనసేన నాయకుడు వెలగల వెంకటరమణ, మాకిరెడ్డి వెంకటరమణ ఉన్నారు.

సూర్యనారాయణమర్తిని దర్శించుకున్న ధర్మశ్రీ

విశాలాంధ్ర-అనకాపల్లి : మండలంలో రాజుపాలెం శ్రీ సూర్యనారాయణమూర్తి ని వైయస్సార్సీపి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ, తన తనయుడు సూర్య విశ్వనాథ్, సేనాపతి సత్యారావు, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ధర్మశ్రీకి సాదరంగా స్వాగతం పలికారు. దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

ధ్వంసమైన స్థానంలో కొత్త అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణంలోని అంబేద్కర్ పార్కులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై మనస్సు చలించి పోయిన పట్టణానికి చెందిన కొంతమంది దళిత నాయకులు చర్యలు తీసుకుని ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి, కొత్తగా రంగులు వేయించారు.

ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థికి డీజీ ఎన్‌సిసి కమెండేషన్ అవార్డు



విశాలంధ్ర-అచ్యుతాపురం : స్థానిక ప్రశాంతి పాలిటెక్నీక్ కళాశాలలో డిప్లొమా మెకానికల్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి గంగిరి దుర్గాప్రసాద్ డీజీ ఎన్ సిసి కమెండేషన్ అవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్‌లో దుర్గాప్రసాద్ కి ఎన్ సిసి రాష్ట్ర డైరెకరేటు డిప్యూటీ డైరక్టర్ ఎయిర్ కమాండర్ విఎమ్ రెడ్డి అవార్డ్ అందజేశారని తెలిపారు. పూడిమడక గ్రామనికి చెందిన దుర్గాప్రసాద్‌ని ప్రశాంతి విద్యా సంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

బిజెపి నాయకులను సన్మానించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-పాయకరావుపేట : పిఎంజెకెకెవై రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బొల్లవరపు రత్నభరత్ ను మండలంలోని గోపాలపట్నం గ్రామం సీతమ్మ కొండమీద ఆ గ్రామానికి చెందిన కె.వి.సత్యనారాయణ రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లి రాంబాబు, బాబా మహదేవ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్, వేముల వెంకటేశ్వరరావు, కలిగట్ల మూల స్వామి, దాసరి జగదీష్, సూరిబాబు, మద్దూరి సూర్య ప్రకాష్, ప్రవీణ్, యాదాల శ్రీను, దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారి జాతర

విశాలాంధ్ర-యలమంచిలి: మున్సిపాలిటీలోని పెద గొల్లలపాలెం వెలసియున్న శ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని మంగళవారం ఘణంగా నిర్వహించారు. అమ్మవారి పండగను పురస్కరించుకుని తెల్లవారుజాము నుండే ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమ, చీర, రవిక సమర్పించి పూజలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం గంటల నుంచి జాతరకి పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఆలయం వద్ద పలు సంస్కృతిక కార్యక్రమాలు, భారీ బాణసంచారణ ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

శ్రీగౌరీ పరమేశ్వరుల ఆలయ నిర్మాణానికి మళ్ల వరాహ నర్సింగరావు విరాళం

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయం నిర్మాణమునకు మళ్ల వరాహ నరసింగరావు,మణి దంపతులు 33,000,రూపాయలు మంగళవారం కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరీ యూత్ సభ్యులు సూరిశెట్టి సోమశేఖర్, మల్ల జోగి నాయుడు, యల్లపు గణేష్,సూరిశెట్టి ప్రసాద్, మళ్ల ప్రసాద్, కాండ్రేగుల వెంకటేష్, మద్దాల గంగాధర్, మల్లరూపేష్ కుమార్, పెతకం శెట్టి దేవి ప్రసాద్, కొయిలాడ వెంకట నరేష్,ఎల్లపు నూకేష్, బుద్ధ ధర్మ, పొలిమేర వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సమితి మొట్టమొదటి అధ్యక్షులు చంద్రమ్మదొరకు ఘన నివాళి

విశాలాంధ్ర-వి. మాడుగుల : మాడుగుల మండలంలో మాడుగుల మొట్టమొదటి సమితి అధ్యక్షుడిగా పనిచేసి మండలాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన దొండా చంద్రమ్మ దొర వర్ధంతి సందర్భంగా గ్రామ ప్రజలు ఆయన పేరున 58 సంవత్సరాలుగా తీర్థ మహోత్సవం నిర్వహిస్తూ ఆయన విగ్రహానికి మోదకొండమ్మ ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, దొండ చంద్రమ్మదొర మనుమలు చంద్రశేఖర్, సతీష్, మురళీ, విస్సు, చంద్రమ్మదొర, విశాల్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు గుర్తించి గ్రామస్తులందరూ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సయ్యపురెడ్డి నారాయణరావు, పాసిల రమణ, రేఖా వెంకటరమణ, పాశిల నాగేశ్వరరావు, తలారి రమేష్, సయ్యపురెడ్డినాగ, దాడి కొండాజీ, బల్ల బాబు, భీమేష్, సుంకర అప్పారావు, దొండా హరిబాబు, వీఆర్వో వెంకటరమణ, కర్రి వరహాలబాబుతో పాటు మండల పరిషత్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న 20 మందిపై కేసు నమోదు

విశాలాంధ్ర-మునగపాక : బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న 20 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల మద్యనే సేవించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

ఎర్రవరం, పెద్దపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-యలమంచిలి : మండలములోని పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎర్రవరం, పెద్దపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి మోహనరావు మాట్లాడుతూ పొగాకు వేసే రైతులకు మంచి ధర వుందన్నారు. క్యూరింగ్ చేసే విధానం బట్టి మంచి ధర నిర్ణయిస్తారు అని తెలిపారు. అనంతరం అప్పలస్వామి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పొగాకు పంటలో కార్శి విధానములో మంచు తగ్గిన తరవాత 19.19.19 ఒక కేజీ ఒక ఎకరానికి పిచికారి చేస్తే పొగాకు ఆకు పటిష్ఠంగా తయారు అవుతుంది అని, మిగిలిన గ్రామాలలో మామిడి, జీడి మామిడి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మంకోజబ్, కార్బెండ్ఇజం మందు లీటర్ నీటికి 2 ఎంఎల్ మందు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే పురుగు మందు ఇమిడెక్లోప్రైడ్ మందు నీ పిచికారి చేయాలి అని, దాని వలన మంచు పురుగు రాకుండా అలాగే కాయలు మంచిగా రౌండ్ గా పెద్దగా వచ్చి మంచి దిగుబడులు సాధించ వచ్చు అని అన్నారు. పప్పు దినుసులు (మినుము, పెసలు) నువ్వులు మరియు చొడి పంటలు సమృద్ధిగా సాగు చేస్తున్నారు అని, పప్పు దినుసు పంటలు ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను బట్టి డై మీథియేట్ వేప నూనెతో కలిపి పిచికారి చేయాలి అని కోరారు. అలా చేసిన యెడల పూత రాలకుండా అలాగే వర్షా భావ పరిస్థితులని బట్టి 19.19.19 ఒక కేజీ ఒక ఎకరానికి పిచికారి చేసినట్లు అయితే మంచి దిగుబడులు సాధించ వచ్చు అని అన్నారు. నువ్వు వంట వేయడలచిన రైతులు ఆఖరి దుక్కిలో సూపర్ ఫాస్ఫేట్ వేసుకుంటే ఆయిల్ దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు దివ్య, ప్రసన్న, రైతులు అప్పలస్వామి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సకాలంలో టీకాలు వేయాలి

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి చంద్రశేఖర్ దేవ్

విశాలాంధ్ర-పరవాద : చిన్న పిల్లలకు సకాలంలో టీకాలు వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఓ) చంద్రశేఖర్ దేవ్ సూచించారు. ఆశా డే సందర్భంగా పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. పీహెచ్ సీలో అందుతున్న ఆరోగ్య సేవలను పర్యవేక్షించారు. టీకాల స్టాకు వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. చిన్నారులకు సకాలంలో టీకాలు అందించి వాటి వివరాలను యువిన్ యాప్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు టీకా ఎంతో అవసరం అన్నారు. మీజిల్స్ వ్యాక్సిన్ పెండింగ్ లేకుండా ప్రతి బిడ్డకు అందచేయాలని ఆదేశించారు. ఈనెల 10న జరిగే నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా పిల్లలందరి చేత ఆల్బెండజోల్ మాత్రలు మింగించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ ప్రతినిధి డి.లోవరాజు సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అక్రమ దత్తత, లైంగిక వేధింపులు, లింగ నిర్ధారణ పరీక్షలు, బాల్యవివాహాలు, బాలల హక్కులకు భంగం వంటి వాటిపై చట్టరీత్యా తీసుకోబోయే చర్యల గురించి వివరించారు. అటువంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే 100, 1098, 112 నెంబర్లకు తెలియజేయాలని ఆశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయశ్రీ కరిష్మా, స్టాటిటికల్ అధికారి రామచంద్రరావు, కమ్యూనిటీ హెల్త్ అధికారి, ఎంఎస్ఎస్ సాయిరాం, పీహెచ్ఎన్ జానకిరామన్, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

చోద్యం విద్యార్థులు జాతీయస్థాయి లంగడీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ

హెచ్ఎం పి.శ్రీనివాసరావు, పిఈటి కుందూరు నూకరాజు

విశాలాంధ్ర-గొలుగొండ : తమిళనాడు రాష్ట్రం పరమకూడి పంబూరులో జనవరి 31నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగిన జాతీయ స్థాయి లంగడీ పోటీల్లో చోద్యం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసరావు పిఈటి కుందూరు నూకరాజు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచుర్యం లేని లంగడీ ఆటల పోటీల్లో ఇతర రాష్ట్రాలు తో పోటీపడి మరి గెలుపొందాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ టీం కోచ్ పిఈటి కుందూరు నూకరాజు 11 మంది విద్యార్థులను తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. పాఠశాల పేరు ప్రఖ్యాతలను ఇతర రాష్ట్రాల్లో విద్యార్థులు తమ క్రీడా ప్రతిభద్వారా తెలియజేశారని కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి సత్తిబాబు సర్పంచ్ ఆధపురెడ్డి గోపాలకృష్ణ, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ వి రమణ, వరప్రసాద్, వాసు, బోధనేతర సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ అక్కులమ్మ పేరంటాలు తీర్థం

విశాలాంధ్ర-సబ్బవరం : సబ్బవరం మండలంలోని రావులమ్మపాలెం గ్రామంలో రథసప్తమి పురస్కరించుకొని మంగళవారం ఉదయం శ్రీ అక్కులమ్మ పేరంటాలు అమ్మవారి తీర్థ మహోత్సవం ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అత్యధికంగా భక్తులు పాల్గొని పేరంటాల అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, మాజీ సర్పంచ్ సభవరపు దేముడుబాబు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పేరంటాలు అమ్మవని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థం పురస్కరించుకొని నిర్వహించిన అన్న సమారాధన నువారు ప్రారంభించారు. ప్రతి సంవత్సరం జక్కన కుటుంబీకులు అందరూ రథసప్తమి నాడే ఈ పేరంటాలు తీర్థ మహోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం 4గంటల నుండి స్వామి గరిడీలు, చిటికెల భజనలతో పలు సంస్కృత కార్యక్రమాలతో ఘనంగా తీర్థ మహోత్సవం జరిగింది. సాయంత్రం 5 గంటలకు నిర్వహించిన బాలనాగమ్మ బుర్రకథ అను సంస్కృత కార్యక్ర మం ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జక్కన సూర్యనారాయణ, జక్కాన శ్రీరామ్మూర్తి, జక్కన సూర్య వెంకటరావు, జక్కాన సత్యనారాయణ, సబ్బవరపు రామునాయుడు, మేడపిరెడ్డి జగన్నాథం, జక్కాన శ్రీనివాసరావు, జక్కాన కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు

విశాలాంధ్ర-మునగపాక : క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,గ్రామస్తులు ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు.ఈ మేరకు మండల కేంద్రం మునగపాకలో మంగళవారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం మరియు 104 వైద్య సేవల శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా దిమ్మల అప్పారావు మాట్లాడుతూ ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని,దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం వారు చేసే ఉచిత క్యాన్సర్ పరీక్షలను చేయుంచుకోవాలని సూచించారు.అలాగే 104 వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారిణి విమలగిరి,హెచ్వి లక్ష్మీ,ఎంఎల్ హెచ్ పి.సంతోష్,ఏఎన్ఎం దేవకి,ఆశ వర్కర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంటకోట డీలర్‌పై 6ఏ కేసు నమోదు

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పెంటకోట గ్రామంలో 43 రేషన్ డిపోలో అవకతవకలు జరుగుతున్నాయంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు ఇంచార్జ్ సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ బి. సూర్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో ఉండవలసిన దానికంటే 170 కిలోలు బియ్యం నిల్వ తక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఈ మేరకు డీలర్ శివ కృష్ణ పై 6 ఏ కేసు నమోదు చేసినట్లు ఇంచార్జ్ సిఎస్ డి.టి. సూర్య తెలిపారు.

ఘనంగా రథసప్తమి వేడుక

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో ఉపమాక దుర్గాభవానీ పీఠంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈమేరకు గురుభవానీ దవరసింగి రాంబాబు ఆదిత్య హృదయం పారాయణం,సూర్య నమస్కారాలు, సూర్యఅష్టకం, సూర్యదండకం, ద్వాదశాదిత్య స్తోత్రం చేశారు. అనంతరం ధూప, దీప, నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి, కార్యజయానికి ప్రత్యక్ష దైవం సూర్యనారాయణ ఆరాధన దోహదపడు తుందన్నారు. ప్రత్యక్ష దైవం సూర్యనారాయణ మూర్తి గ్రహాధిపతని, సృష్టి స్థితి లయకారకుడైన త్రిమూర్తి స్వరూపుడని, గ్రహదోష నివారణ ఆయన వల్లే సాధ్యమవుతుందని చెప్పారు. ఆదిత్యుని ఆరాధన సనాతమైనదన్నారు. విద్యార్థులకు బాల్యం నుంచి సూర్య ఆరాధన నేర్పడంవల్ల వారికి మంచి ఆరోగ్యమే కాకుండా సకల శుభాలు జరుగుతాయని చెప్పారు.

సబ్బవరం : మండలంలోని మొగలిపురం

గ్రామంలో రథసప్తమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయంలో మంగళ వారం ఉదయం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెందుర్తి నియోజక వర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమర్ రథసప్తమి వేడుకల్లో పాల్గొని స్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పెందుర్తి శ్రీ సూర్యనారాయణ మూర్తి ఆలయంలో స్వామిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆలయం కమిటీ సభ్యులు ఆయనకు వేద పండితులతో వేద ఆశీర్వచనం చేయించి ప్రసాదములు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సూర్యభగవానుడి ఆశిష్షులు ప్రజలు అందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారిని కోరుకున్నారు. ఆయనతో పాటుగా సబ్బవరం మండలం వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు యడ్ల నాయుడు, ఉప సర్పంచ్ సిరవరపు వాసు, కరక రాము, గురి శ్రీనివాస్, గోతిరెడ్డి అమ్మతల్లి , పైల రామునాయుడు, గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు.

యలమంచిలి : పట్నంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ సూర్యనారాయణ మూర్తి దేవాలయంలో

మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం నిర్వహించారు. రథసప్తమి పర్వదినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం పలు పార్టీకి చెందిన నాయకులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : మండలంలోని గౌరీపట్నం పెద్దేరు నది తీరాన నెలకొల్పిన సూర్యచంద్ర దేవాలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు వేకువ జామునండి శ్రీ సూర్యనారాయణ మూర్తికి పురుష

సూక్త విధానాల్లో పంచామృత అభిషేకములు, విశేష పూజలు నిర్వహించారు. పెద్దేరు నదీతీరంలో స్నానం ఆచరించి మహిళలు సూర్యుడికి అభిముఖంగా సనాతన సాంప్రదాయ రీతిలో ఆవు పాలు పొంగించి, క్షీరాన్న0 చేసి శ్రీ సూర్య నారాయణమూర్తికి నైవేద్యాలు, మొక్కులు సమర్పించారు.

సబ్బవరం : మండలంలోని దేవిపురంలో శ్రీసహస్రాక్షి రాజరాజేశ్వరి దేవి పీఠంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం ఉదయం 8 గంటల నుండి శ్రీ మేరు ఎదురుగానున్న హోమ శాలలో రథసప్తమి దృష్ట్యా సూర్య భగవానునికి షోడశోపచార పూజ, అష్టోత్తరం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అలాగే శ్యామ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు శ్వేత తామర /కలువ పువ్వులతో సౌందర్య శోభాయ మానంగా కమలాత్మికా అలంకరణలో శ్యామ అమ్మవారిని భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, బ్రహ్మ విద్యానుగ్రహ ప్రదాయిని-మాతంగి అర్చన నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకి కమలాత్మికా సహిత వాగ్వాదినీ మాతంగీ హోమం నిర్వహించారు. ఈ హోమంతో అష్టైశ్వర్య ఆనంద సిద్ధి దాయకం, వాక్సిద్ధి ప్రదాయకం, ఉన్నత విద్యా/ పదవీ ప్రదాయకం కలుగుతుందని గురు మాత అన్నపూర్ణమ్మ తెలిపారు. గురు మాత అందర్నీ ఆశీర్వదించారు. ఈ పూజా కార్యక్రమాలు కందర్ ప్రభాకర్, శ్రీవిద్య ట్రస్ట్ కార్యదర్శి కందర్పరమ పర్యవేక్షణలో జరిగాయి.

కన్యకా పరమేశ్వరి దేవస్థాన శతజయంతి ముగింపు ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-అనకాపల్లి : పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి శతజయంతి ముగింపు ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమ య్యాయి.ఆలయ మంటపంలో విఘ్నేశ్వర పూజ, రక్ష సూత్ర బంధనం, సూర్య నమస్కారాలు, ఉత్సవ ప్రారంభం నీరాజుల మంత్రపుష్పం జరిగాయి. హోమ కార్యక్రమాలు ప్రారంభించారు. సాయంత్రం వెండి రథంపై నగర తిరువీధుల్లో మేళతాళాలతో అమ్మవారు ఊరేగింపు శోభయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ ఊరేగింపులో పులి వేషాలు, దేవతమూర్తుల నేల డాన్స్, కోలాటకం, పలు సంస్కృత కార్యక్రమాలు మహిళలయితే వాసవి మాత నామ సంకీర్తనలతో ఊరేగింపు బయలు దేరింది. పైకార్యక్రమాలు అన్ని రేజేటి శ్రీరామా చార్యులు, రేజేటి సీతారామాచార్యులు పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి వీర వెంకట సత్యనారాయణ మూర్తి బేబీ, కొండమంచిదిలి కమలాకర శ్రీరామ్ ప్రసాద్ కమల, ఆధ్వర్యంలో జరుగును.ఈ కార్యక్రమంలో ప్రతిష్ట జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కోబి చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు

బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి వి, వి.యుఎస్ మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సాంఘిక సంక్షేమ, సాధికారిత జిల్లా అధికారిని రాజేశ్వరి

విశాలాంధ్ర-అనకాపల్లి : హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, భద్రతపై నిర్లక్ష్యం వహిస్తే చర్యల తప్పని జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారిత అధికారిని రాజేశ్వరి హెచ్చరించారు. మంగళవారం గాంధీనగర్ గల సాంఘిక సంక్షేము కళాశాల బాలుర వసతి గృహాన్ని సందర్శించి మరమ్మతు పనులను పరిశీలించారు. మరమత్తుల పనులు ప్రారంభించిన నేపథ్యంలో వారం క్రితం విద్యార్థులను హాస్టల్ మేడ పై టెంట్ వేసి తాత్కాలిక వసతి కల్పించారు. హాస్టల్ గదులు మరమ్మలు పూర్తి కావడంతో మూడు రోజుల నుంచి విద్యార్థులు గదుల్లోనే నిద్రిస్తున్నారు. నిచ్చెన ద్వారా మెడపై ఉన్న తాత్కాలిక వసతికి విద్యార్థులు వెళ్లిన సంఘటనపై సంక్షేమాధికారిని మందలించారు. ఇది ప్రమాదకరమని మరొకసారి ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రస్తుతం విద్యార్థులకు గ్రానైట్తేసిన గదులకు ఏర్పాటు చేసారు. సౌకర్యంగా ఉన్నదా అని విద్యార్థులను అడిగారు. భవనపు మరమ్ము తు పనులు త్వరితగరిణిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడదని కాంట్రాక్టర్ కు సూచించారు. అలాగే బీసీ బాలుర వసతి గృహమును సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలలో శత శాతం మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని సూచి0చారు. అలాగే విద్యార్థులకు పెట్టి భోజనాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఏ ఎస్ డబ్ల్యూ ఓ ఈశ్వరరావు, వార్డెన్ రామయ్య, సత్యనారాయణలు ఉన్నారు.

గుర్లలో మృత్యు ఘోష...

ఒకే రోజు ముగ్గురు మృతి

భయాందోళనలో గ్రామస్తులు

విశాలాంధ్ర-గుర్ల : మండల కేంద్రంలో ఒకవక్క డయేరియా మరోపక్క వృద్ధులు మృతి చెందడంతో గ్రామంలో ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి గ్రామంలో ఇప్పటికే సుమారుగా 20 మంది డయేరియా బారిన పడి చికిత్స పొందుతున్నారు మరోపక్క గంటల వ్యవధిలోనే ముగ్గురు వృద్ధులు మృతి చెందడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు గత ఏడాది అక్టోబర్లో డయేరియా ప్రజలు 14 మరింది మృతి చెందిన సంగతి తెలిసిందే అదే పరిస్థితి గ్రామంలో మళ్లీ రావడంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు గ్రామంలో ఇటువంటి ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని వైద్య అధికారులు చెబుతున్నప్పటికీ ప్రజలు మాత్రం ఆందోళన చెందుతున్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాల మీద దాడులు పెచ్చుమీరు పోతున్నాయని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ విగ్రహాల మీద దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన మీద ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించాలని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సంఘటన స్థలాన్ని సందర్శించాలని డిమాండ్ చేసారు. బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం మీద దాడి అంటే రాజ్యాంగం మీద దాడేనని కృష్ణ స్వరూప్ విచారణ వ్యక్తం చేశారు.

అనకాపల్లి పార్లమెంట్ బాధ్యత నీదే ధర్మన్నా...

ధర్మశ్రీని కొనియాడిన జగన్

విశాలాంధ్ర-చోడవరం : రానున్న ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు పరిధిలో పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ తో పాటు పార్లమెంట్ పరిధిలో గల ఏడు స్థానాలు గెలిపించి తీసుకురావాల్సిన బాధ్యత నీపై ఉందంటూ వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ అనకాపల్లి పార్లమెంట్ వైసిపి పరిశీలకుడు ధర్మశ్రీ తో అన్నారు. మంగళవారం ఆ పార్టీ నాయకులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ తో కలిసి ధర్మశ్రీ విజయవాడలో జగన్ ను మర్యాద దూరంగా కలిసి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంటు పరిధిలో పార్టీ పరిస్థితిని గురించి వాకబు చేస్తూ.. పార్లమెంట్ బాధ్యతలు అప్పగించిన వెను వెంటనే పార్లమెంట్ స్థాయిలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల్లో జోష్ పెంచావని కొనియాడారు. ఇదే ఉత్సాహం కొనసాగిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో నూ, 2029 సాధారణ ఎన్నికల్లో కూడా పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని సూచించారు. అలాగే చోడవరం నియోజకవర్గంలో కూడా యధా ప్రకారం దృష్టి కొనసాగించాలని అమర్నాథ్ కి అండగా ఉండాలని ధర్మ శ్రీ కి సూచించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ మా అధినేత జగన్ చాలా ఉత్సాహంగా ఉన్నారని మరలా అధికార పగ్గాలు చేపట్టగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు నాయకులు కూడా మరింత ఉత్సాహంతో పనిచేయాలని కోరారు.